జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 29 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 304 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

# చలో కలెక్టరేట్..

సిద్దాపూర్ నుండి ప్రారంభం

జూన్ 1న ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభం.

ప్రభుత్వం డంపింగ్ ప్రతిపాదన వెనక్కు తీసుకున్నంత వరకు ఉద్యమం ఆగదు.

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలి.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మే సత్యనారాయణ.





కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి)



సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ డంపింగ్ పోరాట వ్యతిరేక కమిటీ కలెక్టరేట్ వరకు యాత్ర చేపట్టాలని నిర్ణయించింది. జూన్ 1 సోమవారం రోజున ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభం అవుతుందని బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు మండల పరిధిలోని వివిధ గ్రామల ప్రజలు పార్టీలకతీతంగా ఇదే మా ఆహ్వానంగా భావించి యువకులు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురువారం డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సిద్దాపూర్ లో చలో కలెక్టరేట్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. తదుపరి అయన చలో కలెక్టరేట్ యాత్ర షెడ్యూల్ విడుదల చేశారు.

**షెడ్యూల్ ఇలా...**

సిద్దాపూర్ హనుమాన్ దేవాలయం నుండి ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభమై 8 గంటల 30 నిమిషాలకు ఎస్ బి పల్లి, 9 గంటలకు దిలవర్ గూడా, 9:15 నిమిషాలకు సుభాన్ పూర్, 9:30 నిమిషాలకు దుబ్బచర్ల, 10 గంటలకు మన్సాన్ పల్లి, 11 గంటలకు మహేశ్వరం, 11:30 నిమిషాలకు తుక్కుగూడ మీదుగా 12 గంటల 30 నిమిషాలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ కోఆర్డినేటర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్ లు భాతుక దేవేందర్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, పెంట నోళ్ల యాదగిరి, సభ్యులు గోపాల్ నాయక్, వడ్డే బాలయ్య, దన్నాడ జంగయ్య యాదవ్, దేశాల భీమయ్య, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోసకారి కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగలడం ఖాయం

## రైతుగోస - బీజేపీ భరోసా కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

శేరిలింగంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి):











రైతు గోస బీజేపీ భరోసా 4వ రోజు కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా మామడ,సోన్ గ్రామాలలోని ఐకేపీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ నేతలు పరిశీలించారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే లు రాకేష్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, రామారావు పాటిల్, ఎమ్మెల్సీ లు మల్క కొమరయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు లేక, టార్పన్ కవర్లు లేక, కమిషన్ ఇచ్చేదాకా ధాన్యం కొనేవారే లేక అరిగోసలు పడుతున్నామని బీజేపీ నేతల ముందు రైతులు కంటతడి పెట్టుకున్నారు. రైతుల పరిస్థితి చూసి చలించిపోయిన బీజేపీ నేతలు.. కొనుగోలు కేంద్రాల వద్ద నుంచే జిల్లా అధికారులకు ఫోన్ చేసి సీరియస్ అయ్యారు. సాధ్యమైనంత త్వరగా, వర్షాలు పడే లోపు షరతులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. అప్పటి వరకు బీజేపీ రైతులకు అండగా ఉంటుందని...చేతకాని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ కు రైతుల ఉసురు తగులుతుందని ఆయన మండిపడ్డారు. రైతులు అధైర్య పడొద్దని, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని కొమరయ్య భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, శ్రీనివాస్ రెడ్డి

## ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాదు దేశానికే తలమానిక

## వచ్చే నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయ భవనం ప్రారంభం.?





# ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యం



ఇబ్రహీంపట్నం మే 28 ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్మిస్తున్న "ఫ్యూచర్ సిటీ" పనులను, రాష్ట్ర ఐటీ, రెవెన్యూ హౌసింగ్ శాఖల మంత్రులు, కార్యాలయ భవనాన్ని సందర్శించి పనులను సమీక్షించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ఖాన్పేట్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పనులను, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి, ప్రాజెక్టు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఫ్యూజనా) కార్యాలయ భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా, జూన్ 2 లేదా 3 తేదీల్లో నిర్వహించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమానికి ముందుగా పనుల పురోగతిని పరిశీలించేందుకు తాము వచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును భవిష్యత్తులో ప్రపంచస్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇక్కడ తీసుకునే ప్రతి నిర్ణయం, ప్రతి కార్యాచరణ గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా స్పష్టమైన దృక్పథంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులపై రాబోయే రోజుల్లో ఆధునిక నిర్మాణాలు వెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని, తమ ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఇప్పటికే పోలీస్ కమిషనరేట్ ఏర్పాటుతో పాటు, గ్లోబల్ ప్రెజెన్స్ కలిగిన ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చట్టం ద్వారా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి కట్టుబడి పని చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎదురైన ఆటుపోట్లు అధిగమిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ సానుకూల దృక్పథంతో

- మిగతా 2లో

## బక్రీద్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**– పర్యవేక్షించిన వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా**





**వికారాబాద్ ప్రతినిధి, మే 28(ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె జిల్లాలోని పాత తాండూర్ ఈద్గా తో పాటు వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రార్థనలకు హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసి అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజలందరూ సోదరభావంతో, ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా బక్రీద్ ప్రార్థనలకు హాజరైన ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్దకు వచ్చిన చిన్నారులకు "ఈద్ ముబారక్" చెబుతూ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని వివోఏల నిరసన



**మోమిన్ పేట మే 28 (ప్రజా జ్యోతి):** మోమిన్ పేట మండల లోని విధులు నిర్వహిస్తున్న గ్రామ సంఘాల వివోఏలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు వివోఏలా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు గత తొమ్మిది రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల సమైక్య కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకొని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రతాతో పాటు తగిన వేతనాలు సేవా పరిరక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వివో ఏలు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మల్లేశం, పోచమ్మ ,రేష్మ, శశికళ, రిబ్బిక, మమత, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్





**పరిగి, మే 28 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయ పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, భవిష్యత్‌లో త్వరితగతిన పనులు పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. స్థానిక నాయకులు కూడా పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దాతలు ముందుకు వచ్చి గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు

**– కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ వసంత్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ఎన్టీరామారావు తో ప్రారంభమైందని, నేను మొట్టమొదట ఓటు హక్కు తెలుగుదేశం పార్టీ నుంచే వినియోగించుకున్నానని గుర్తు చేసుకున్నారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పెట్టాలని, కేపిహెచ్బి డివిజన్ లో మూడు ఎకరాల స్థలంలో ఎన్టీఆర్ పేరు మీద స్కూల్ నిర్మాణం చేపట్టామని, దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి బీసీ, ఎస్సీ వంటి కులాల వారి అభ్యున్నతికి తోడ్పడిన గొప్ప మహానుభావుడు, గొప్ప నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి యుగ పురుషుడిగా చరిత్రలో నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు శ్యామలరాజు, వసంత్ నగర్ వాసులు, స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి





**యాలాల్ మే 28 ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో సద్వినియోగం చేసుకోవాలని , నూతనంగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలను మండల పరిధిలో ఏర్పాటు చేయనున్నట్లు మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నికోలస్ మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఉత్తరువుల అనుగుణంగా డీఈవో వికారాబాద్ సూచన ప్రకారం మండలంలోని గత విద్యా సంవత్సరం ప్రారంభించబడిన ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఖూరా చెన్నారం , అలాగే వీరాూ సంగెంకుర్ధు పాఠశాలలను సందర్శించి అక్కడున్న ప్రభుత్వం టెండర్ ద్వారా సరఫరా చేసినటువంటి టిఎల్ఎం మరియు కిట్స్ అన్నిటిని కూడా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ ప్రైమరీ పాఠశాల ఇన్స్ట్రక్టర్ ఆయాల సమక్షంలో ప్రతి ఐటమ్ ను పరిశీలించి ధ్రువీకరించారు. సుమారుగా 45 రకాల మెయిన్ ఐటమ్స్ అలాగే సుమారుగా 100 రకాల సబ్ ఐటమ్స్ ని మొత్తం ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించారు. దీనిలో భాగంగా చెన్నారం గ్రామ సర్పంచ్ నవీన పవన్ రెడ్డి తన సొంత కుమారునితో పాటు గ్రామంలోని 15 మంది విద్యార్థులను ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాధికారి వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సంగెం కుర్ధు పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేష్, గ్రామ సర్పంచ్ సుధా లక్ష్మీకాంత్ రావు, పాఠశాల ఇన్స్పెక్టర్ లత,ఆయా మహేంద్రమ్మ, ఉపాధ్యాయురాలు జయశ్రీ సమక్షంలో ప్రతి ఐటమ్ ను క్షుణ్ణంగా పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు ధ్రువీకరించారు. ఈ విద్యా సంవత్సరం2026-27 గాను నూతనంగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలు, గ్రానూ కోకట్ ,వీరాూ యాలాల బాయ్స్, వీరాూ జుంటిపల్లి, వీరాూ అగ్గనూర్ మరియు వీరాూ పగిడాల్ మంజూరయ్యాయని తెలిపారు.

## తెలుగుజాతి పౌరుషాన్ని దశ దిశలా వ్యాపింపజేసింది నందమూరి తారక రామారావు

**– కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** తెలుగుజాతి పౌరుషాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం వీధి వీధిన వాడవాడలా ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలతోపాటు కాంగ్రెస్ నాయకులు సైతం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ లు, ద్విచక్ర వాహన ర్యాలీలు, రక్తదానాలు, అన్నదానాలు గొప్పగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని బండి రమేష్ సందర్శించారు. ఈ శిబిరం నిర్వాహకుడు వెంకట్రావు ని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్ రావు కూడా హాజరయ్యారు. వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇక్కడ కార్యక్రమానికి వేలాది మంది తెలుగుదేశం పార్టీ అభిమానులు హాజరయ్యారు. అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి నగర్ తో పాటు ఎన్టీఆర్ ఘాట్ వద్ద జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమానికి బండి



రమేష్ హాజరై ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు

**– వివేకానంద నగర్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహణ**

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ హాజరు**

**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన స్వర్గీయ నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, పీఏసీ చైర్మన్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన ఎన్టీఆర్ అభిమానులు, స్థానిక ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి ఎన్టీఆర్ ని స్మరించుకుంటూ పూలతో నివాళులు అర్పించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం ఎన్టీఆర్ చిత్రపటాలు, జెండాలు, నినాదాలతో కళకళలాడింది. అభిమానుల హర్షధ్వానాల మధ్య ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేక్ కట్ చేసి అభిమానులకు కేక్, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం, పేదలకు ఉచిత బియ్యం అందించడం, మారుమూల గ్రామాలకు రోడ్లు, మంచినీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు కల్పించడం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు" అని పేర్కొన్నారు. అలాగే రాజకీయాల్లో సామాన్య ప్రజలకు అవకాశాలు కల్పించి ఎంతో మందిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. నేడు భౌతికంగా మన మధ్య లేకపోయినా,



ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పాలన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి" అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంతరావు, సంజీవరెడ్డి, రామకృష్ణ, మల్లయ్య, లింగయ్య, లక్ష్మీబాయి, యాదగిరి, శ్రీధర్, సూర్యనారాయణ, మూర్తి, జి.ప్రసాద్, రామ్ రెడ్డి, చల్లారావు, సునీల్ పటేల్, కిషోర్ గ్రానైట్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలతో వివేకానంద నగర్ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. అభిమానులు ఎన్టీఆర్ నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

## పొంగులేటి బీసీలపై నీకు చులకన భావం ఏంటి?

**బీసీలను చిన్నచూపు చూస్తున్న మంత్రి పొంగులేటి బహిరంగ క్షమాపణ చెప్పాలి.**

**ఎత్తారి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి దిష్టిబొమ్మ దగ్ధం**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 28(ప్రజాజ్యోతి)** బీసీ సమాజాన్ని చులకన భావంతో చూస్తున్నా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తారి భీమరాజ్ డిమాండ్ చేశారు. గురువారం హయత్ నగర్ మండల కేంద్రంలోని విజయవాడ జాతీయ రహదారి మహనీయుల విగ్రహాల వద్ద ఎత్తారి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నామని ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అధికార గర్వంతో బీసీ సమాజంపై చులకన భావంతో కాగితాలను విసిరేసి బీసీ సమాజాన్ని అవమానపరిచిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి బీసీ సమాజం సత్తా చాటుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హయత్ నగర్ గౌడ సంఘం అధ్యక్షుడు నక్క రంజిత్ గౌడ్, పిట్టల జంగం ముదిరాజ్, ముదిపిట్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా వజీర్ ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** రాష్ట్ర టీపీసీసీ కో-కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ ధర్మకర్త పూల నాగరాజు, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు నందమూరి తారక రామారావు

**– మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు ఎంతగానో సేవలందించి వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్న మహానాయకుడు నందమూరి తారక రామారావు అని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మోతీనగర్ లో ఉన్న ఆయన విగ్రహానికి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజ్ కుమార్ గౌడ్, వెంకట్ స్వామి, తుకారాం, చక్రపాణి, శ్రీనివాస్, ధర్మయ్య, అశ్విన్, నరేష్, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలి





---రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్ల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్లో పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ లెవెల్ సభ్యులను గుర్తించి బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ నిలబెట్టే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషిచేసి పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి కచ్చితంగా తగిన గుర్తింపు,సముచిత స్థానాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి బూతులో ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా నాయకులు కృషి చేసి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసే విధంగా ప్రజలను సమాయత్తం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్,సరికొండ వెంకటేష్, పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్ వో సిలు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

. పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది



**బోయిన్ పల్లి, మే 28 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం తన నివాసంలోని కార్యాలయంలో ఇద్దరు నిరుపేద రోగుల కుటుంబాలకు రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీలను (ఎల్ ఓ సిలు) అందజేశారు. నియోజకవర్గంలోని అన్నా నగర్ ప్రాంతానికి చెందిన ఒందుగ యాదమ్మకు రూ.2.50 లక్షలు, హిమాయత్ సాగర్ శకరం ప్రాంతానికి చెందిన ఇందూరి వేణుగోపాల్కు రూ.2.50 లక్షలు చొప్పున మొత్తం రూ.5 లక్షల ఎల్ ఓ సిలను నిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్య చికిత్సకు డబ్బు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. యాదమ్మ, వేణుగోపాల్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఆర్టీసీ చైర్మన్ కొత్త సంజీవ రెడ్డికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ఘన నివాళి

. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**బోయిన్ పల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ హైదరాబాద్ రీజనల్ మాజీ చైర్మన్ కొత్త సంజీవ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం గురువారం పెద్ద గోల్కొండలోని సంఘీ గూడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై కొత్త సంజీవ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. తరువాత సంజీవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, బాలంరాయి రవి, ఇటుక గోపి, గజ్వేల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ లో డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో వైభవంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





**ఉప్పల్, మే 28, ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని ఉప్పల్ నియోజకవర్గం, చిలుకానగర్ డివిజన్లో సీనియర్ నాయకులు డాక్టర్ అంతగల్లా అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇమామ్, మల్లేష్ యాదవ్, కృష్ణారెడ్డి, రాజు, ఎల్లయ్య, కన్నారావు మరియు యువ నాయకులు బజారు హేమంత్ గౌడ్, శివ కెపి, సురేష్ ముదిరాజ్, పిట్ల రమేష్ తదితరులు పాల్గొని ఆ మహానీయుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సేవలపై బైక్ ర్యాలీలు



**హైదరాబాద్, మే 28 (ప్రజా జ్యోతి) :** చిన్న, మధ్య తరహా వ్యాపారులు(ఎంఎస్ఎంఈలు), స్వయం ఉపాధి రంగాల వారికి ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు సారథి ఫైనాన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించినట్లు సారథి ఫైనాన్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాపార విభాగాధిపతి హరీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాలీల సందర్భంగా వ్యాపారులు, చిన్న దుకాణదారులు, స్థానిక పారిశ్రామిక వేత్తలను నేరుగా కలిసి వ్యాపార రుణాలు, ఆర్థిక సేవలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అధికారిక రుణాల ప్రాధాన్యం, వ్యాపార విస్తరణకు అవసరమైన ఆర్థిక సహాయం, ప్రత్యేక రుణ పథకాల వివరాలను తెలియజేశారు. రెండో, మూడో శ్రేణి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమగ్రత పెంపొందించేందుకు సంస్థ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. చిన్న వ్యాపారులతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మియాపూర్, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఈ ర్యాలీల్లో సంస్థ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## చిల్కానగర్, బీరప్ప గడ్డ ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు,

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, మే 28, ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ ఈద్గా లో మస్జిద్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రార్థన అనంతరం ప్రతి ఒక్కరికి బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలిపారు త్యాగానికి ప్రతిరూపమైన బక్రీదు పండుగను ముస్లిం సోదర సోదరీమణులు సుఖ సంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో కలిసి అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆ అల్లా ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని అన్నారు.కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు అధ్యక్షులు హనీఫ్,ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బాస్ కమిటీ సభ్యులు అల్తాఫ్,ఇమాం, మహమూద్, షఫీ, హనీఫ్ ,గౌస్, భాష, మహమ్మద్, బాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, బాణాల నారాయణరెడ్డి, అశోక్ చారి రవీందర్ గౌడ్ , ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రోటీన్ వినియోగంపై ఆశీర్వాద్ దేశవ్యాప్త ప్రచారం




**హైదరాబాద్, మే 28 (ప్రజా జ్యోతి) :** అధిక ప్రోటీన్ ఉన్న ఆశీర్వాద్ ఆటా దేశవ్యాప్తంగా 'ఏం తినేసి వచ్చాడో?' పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ప్రోటీన్ ప్రాధాన్యాన్ని తెలియజేయడమే ఈ ప్రచార లక్ష్యం అన్నారు. గోధుమలు, సోయా, శనగపప్పు, ఓట్స్ మిశ్రమంతో తయారైన ఈ ఆటా 100 గ్రాములకు సుమారు 15 గ్రాముల ప్రోటీన్ అందిస్తుందని తెలిపారు. ఐపీఎల్ నేపథ్యంలోని ప్రకటనల ద్వారా రోటీ ద్వారా కూడా శక్తి, బలం పొందవచ్చని సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. 1 కేజీ, 5 కేజీల ప్యాకుల్లో ఈ ఉత్పత్తి హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో ఈ-కామర్స్ ప్లాట్ఫార్మ్లలో అందుబాటులో ఉందని తెలిపారు. ఆశీర్వాద్ ఆటా విత్ హై ప్రోటీన్ ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాదు, చెన్నై, కోల్?కత్తా నగరాలలో ఈ-కామర్స్ ప్లాట్ఫార్మ్ పై 1 కేజి, 5 కేజీల ఎస్?కేయూలలో అందుబాటులో ఉందని చెప్పారు.

## సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ వద్దు

- పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి



**కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి):** ఎక్కడి నుంచి చెత్తను సేకరించి మా ప్రాంతంలో వేస్తే ఊరుకోమని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆ భూములను పరిశ్రమల స్థాపనకు కాకుండా ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోబోమని సిద్దాపూర్ గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాలైన ఏనుగుమడుగు తండా,కొడిచెర్ల తండా,ఎస్బి పల్లి,కొడిచర్ల,పెంజర్ల ఇనుముల్నర్వ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఏర్పాటు చేసిన సుమారు 340 ఎకరాల టీజీఐఐసీ స్థలాన్ని ఏకో టౌన్షిప్ కోసం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్





**బషీరాబాద్ మే 28 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండలంలోని జీవన్గి, మంతటి, మైల్వార్, ఎక్మాయి, దామర్ చెడ్, నీళ్లపల్లి, క్యాద్గిర, నవల్గా, కొర్విచెడ్, కాశీంపూర్, పలు గ్రామాలతోపాటు, బషీరాబాద్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నవాద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఈద్గా వద్ద వెళ్లి ముస్లిం సోదరులకు కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడుతూ అన్ని పండుగలను కలిసి జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, రియాజ్, రాము జగదీష్, మైముద్ ,మైనార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు..





**యాలాల్ మే 28 ప్రజా జ్యోతి :** త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే ముస్లింల పవిత్ర పండుగ 'బక్రీద్' (ఈద్-ఉల్-అజ్హా) వేడుకలు యాలాల మండల వ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో , ఘనంగా జరిగాయి. గురువారం యాలాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబాతో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం అక్బర్ బాబా, సర్పంచ్ శివయ్య,మండల అధ్యక్షుడు మహిపాల్ సోదరులందరికీ ఆలింగనం చేసుకుని, బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజుల సందర్భంగా దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం మరియు సుఖసంతోషాలు నెలకొనాలని అల్లాహ్ను ప్రార్థించారు. ఈ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం, కరుణను మరింత పెంపొందించాలని వారు ఆకాంక్షించారు. మండల వ్యాప్తంగా పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసిందన్నారు. చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఆనందమయం చేశారు. మధుసూదన్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు మరుమతులు వెంటనే చేయాలి

- ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు



**బషీరాబాద్ మే 28 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండల్ కొర్విచేడ్ గని ఆర్అండ్ బి మెయిన్ రోడ్ నుండి కొర్విచేడ్ గ్రామానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు టూ వీలర్ వాన దారులకు చాలా ఇబ్బంది కలుగుతుంది కాలు నడక పోయే ప్రజలకు, ఆటో వాహన దారులకు చాలా ఇబ్బందిగా మారిందని వాహన దారులు చెప్పుకొస్తున్నారు. గత ఐదు ఆరు సంవత్సరాల క్రితం ఈ రోడ్డు మంజూరు కావడం జరిగింది. కానీ కాంట్రాక్ట్ రోడ్డు వేయడానికి రావడం లేదని గ్రామ పెద్దలు చెప్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు త్వరలోనే కొత్త రోడ్ వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాత్రిపూట వెళ్లాలంటే ఎక్కడ గుంత ఉంది అని వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి



**బషీరాబాద్ మే 28 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, కొర్విచెడ్ గని సర్పంచ్ భర్త వడ్డే శ్రీనివాస్ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి గురువారం కొర్విచేడ్ (గని) గ్రామం వారి నివాసానికి వెళ్లి వడ్డే శ్రీనివాస్ పరామర్శించిడంజరిగింది. ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉల్గప్ప, వెంకట్ రెడ్డి, వీరన్న వెంకటరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు.



**రంగారెడ్డి మే 28 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103 వ జయంతి మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ హుడా కాలనీలో ఆకారం విజయేందర్ , రమేష్ బాబు, సుంకరి సతయ్య గౌడ్ ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు స్వాతి చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు, పాదాచారులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బోడు నర్సి యాదవ్ ,నాగేంద్రరావు ,ప్రేమ్, ఎంవీ రావు లు పాల్గొన్నారు.

## నగరంలో దేశపు తొలి క్లా ఎంటర్టైన్మెంట్ ప్రారంభం



**హైదరాబాద్, మే 28 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు తొలి ప్రత్యేక క్లా ఎంటర్టైన్మెంట్ బ్రాండ్ క్లా కల్చర్ తన ఫ్లాగ్‌షిప్ డెస్టినేషన్‌ను నగరంలోని శరత్ సిటీ కాపిటల్ మాల్లో ప్రారంభించినట్లు క్లా కల్చర్ సీఈఓ సిల్వియో లీడిట్కే గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వినోద కేంద్రంలో 70కి పైగా ప్రీమియం క్లా మెషీన్లు, ప్రత్యేక ప్రైజ్ వాల్, డిజిటల్ గేమ్ కార్డ్ సిస్టమ్, కలెక్టర్ల కోసం అరుదైన ట్రోఫీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జెన్ జెడ్, మిలీనియల్స్, కుటుంబాలు, పాప్ కల్చర్ అభిమానులను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ సోషల్–ఫస్ట్ ఎంటర్టైన్మెంట్ స్పేస్ వినోదానికి కొత్త అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు.

## అనారోగ్యం నుంచి కోలుకున్న రామలింగ చారిని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ భవాని నగర్‌కు చెందిన రామలింగ చారి ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకుని ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రామలింగ చారి త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ప్రజల ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం చారి, గడ్డం నర్సింగరావు, సాయిలు చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

– టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామెల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు



**ఉప్పల్, మే 28 (ప్రజా జ్యోతి ):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా బోడుప్పల్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. బోడుప్పల్ టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామెల శ్రవణ్ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజా సంక్షేమ పాలనకు ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ, బద్దుల గాలయ్య, వీరమల్ల వెంకటేష్, శ్రీకాంత్, వినయ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## సీఎం సహాయనిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలి



– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్

**ఇబ్రహీంపట్నం మే 28 ప్రజాజ్యోతి:** ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు నూకం బాలరాజు చిందం శ్రీశైలంల, మార సురేష్ ఆధ్వర్యంలో లబ్దిదారుని ఇంటికెళ్లి ఎల్ఓసి అందజేశారు.. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని సీఎం సహాయనిదిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు. మంచాల మండలం, ఆరుట్ల గ్రామానికి చెందిన గోగిరెడ్డి ప్రేమలతకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ.75000 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిని ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్దిదారుని ఇంటికెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుక బడిన ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్య సదుపాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధిని ఏర్పాటు చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని.. ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరె బాబు, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్, దాసరమోని అశోక్, భాస్కర్, రైనా, ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా (ఎస్ ఐ ఆర్)సమగ్ర సవరణ సమావేశం

– ఓకే అతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్,ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్





**ఉప్పల్, మే 28, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ డివిజన్ లో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – సర్ ) కార్యాచరణ సమావేశానికి ముఖ్యఅతిథిగా జననేత ప్రజాసేవకుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఉన్న నకిలీ, చనిపోయిన, వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి పేర్లను ఖచ్చితమైన మ్యాపింగ్ ద్వారా తొలగించాలని, ఎలక్షన్ కమిషన్ తరపున వచ్చే బూత్ లెవెల్ ఆఫీసర్లు ( బి ఎల్ ఓ ) నిర్వహించే ఇంటింటి సర్వేలో బీజేపీ బి ఎల్ ఏ -2 చురుగ్గా పాల్గొనాలని, ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల చేరికలు, సవరణలకు సంబంధించిన ఫారాలను (ఫారం-6, ఫారం-7, ఫారం-8 మొదలైనవి) సకాలంలో డిజిటలైజ్ చేసేలా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లను అక్రమంగా చేర్చే ప్రమాదం ఉందని, అలాంటి వాటిపై తక్షణమే అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పోరాడాలని ముఖ్యంగా సరిహద్దులు లేదా కొన్ని ప్రత్యేక ప్రాంతాల్లో సరైన ధృవీకరణ పత్రాలు లేని అక్రమ ఓటర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకునేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఆర్ ఎస్ ఎస్ సంఘ్ పెద్దలు చెన్నం రాజు బి ఎల్ ఏ-1 పోతగాని గోపాల్ గౌడ్,గోరిగే కృష్ణ శక్తి కేంద్రం ఇంచార్జ్ బి ఎల్ ఎ – 2 లు, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్టీ రామారావు

--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

– రాజేంద్రనగర్ లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

– ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (ప్రజా జ్యోతి)** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు నందమూరి తారక రామారావు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, నార్సింగి, మణికొండ,శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు. మైలార్దేవుపల్లిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,అనంతరం కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండాలని గూడు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి అయిన మహనీయుడు ఎన్టీ రామారావు అన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో ఎలుగెత్తి చాటి, తెలుగు ప్రజల సత్తా ఏంటో చూపించారు అన్నారు. తెలుగు రాష్ట్రాలలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలకు రాజకీయంగా ఎదుకుదలను నేర్పిన నాయకుడు అన్నారు. ప్రజాసేవలోని సినీ రంగంలోని ఎన్టీఆర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నాయకులు మాధవరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సరికొండ వెంకటేష్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేద ఆశీర్వచనముతో జల్లి మోహన్ మంజుల దంపతులను సన్మానించిన శివాలయం కమిటీ కమిటీ

– హరిహర క్షేత్రానికి 21 విరాళం ప్రకటించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్





**ఉప్పల్, మే 28, ప్రజా జ్యోతి :** శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం( హరి హర క్షేత్రం) పునర్నిర్మాణం లో భాగంగా చిల్కానగర్ వాస్తవ్యులు గ్రామ పెద్దలు బీ=ూ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్ మంజుల దంపతులు భారీ విరాళం ఇరవై ఒక్క లక్ష రూపాయలు( 21,00000 ) ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రకటించిన శుభ సందర్భంగా శివాలయం కమిటీ ఆధ్వర్యంలో జల్లి మోహన్ మంజుల దంపతులకు వేద ఆశీర్వచనము, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిలకనగర్ కు జల్లి మోహన్ చేస్తున్నటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. జల్లి మోహన్ మాట్లాడుతూ గుడి నిర్మాణంలో తన వంతు బాధ్యతగా అన్ని విషయాల్లో ముందు ఉంటానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు. దాసరి కృష్ణ. ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్. కమిటీ సభ్యులు, దేవసాని బాలచందర్, గోనె అంజయ్య, పతంగి అమృత రావు, పాల్వంచ విటల్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, బలరాం, గూడా శ్రీశైలం, బోడా విద్యాసాగర్, వీరారెడ్డి, పాల్గొన్నారు,

# తుర్కపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్‌కు భారీ చేరికలు

– ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన స్థానిక నాయకులు





**అల్వాల్ మే 28 (ప్రజా జ్యోతి ):** మల్కాజ్గిరి నియోజకవర్గంలోని తుర్కపల్లి డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి భారీ స్థాయిలో చేరికలు కొనసాగుతున్నాయి. ఈరోజు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తుర్కపల్లి డివిజన్‌కు చెందిన పలువురు స్థానిక నాయకులు బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బాబురావు, మరియదాస్, అశోక్ కుమార్, రవికుమార్, మహేందర్, రాజీవ్, అశోక్, నాగరాజు, శేఖర్, విజయ్ కుమార్, రాజేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పుట్నాల కృష్ణా, శోభన్ బాబు, భాస్కర్ రెడ్డి, మహేష్, జావీద్ తదితరులు పాల్గొని కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు మరియు కార్యకర్తల కృషితో బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు మరింత బలోపేతం అవుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి తాము నిరంతరం కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు.

పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.దతుర్కపల్లి డివిజన్‌లో స్థానిక నాయకుల భారీ చేరికలతో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశాయి.

# పంచవటి కాలనీలో పాదయాత్ర -- ప్రజా సమస్యలపై ప్రత్యేక పరిశీలన

- వర్షాకాలానికి ముందే సమస్యల పరిష్కారానికి హామీ

**అల్వాల్ మే 28 (ప్రజా జ్యోతి ):** మచబొల్లారం పరిధిలోని పంచవటి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు మౌలిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈరోజు ప్రత్యేక పాదయాత్ర మరియు పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 ఉ 191 ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ పాల్గొని కాలనీలోని సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. పాదయాత్ర సందర్భంగా కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్లు, ఓపెన్ నాలా సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఓపెన్ నాలాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులైన డీఈ మహేష్ మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని



సూచించారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, పార్కులు మరియు కాలనీలో పచ్చదనం పరిరక్షణ, శుభ్రత నిర్వహణ వంటి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అభ్యర్థనలను సానుకూలంగా స్వీకరించిన నాయకులు, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి



కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు లక్ష్మీనారాయణ, రాజీవ్, దర్శన్, మహిపాల్, రాము, యశ్వంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, సర్వేష్ యాదవ్, వెంకటేష్, దేవా, జితేందర్, కొండల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అల్వాల్ హిల్స్ కాలనీలో "మీ సురక్ష" అవగాహన కార్యక్రమం

**అల్వాల్, మే 28 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్వాల్ హిల్స్ కమిటీ హాల్‌లో "మీ సురక్ష" యాప్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అల్వాల్ ఎస్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్ఐ దేవేందర్ పాల్గొని కాలనీ వాసులకు భద్రత, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు మరియు ప్రజా రక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కాలనీలలో నివసిస్తున్న పొరుగువారు, వృద్ధులు, గృహ సేవకులు, వాచ్‌మెన్‌లు, డ్రైవర్లు, అద్దెదారులు మరియు ఇతర సహాయక సిబ్బందికి సంబంధించిన వివరాలను "మీ సురక్ష" యాప్ ద్వారా నమోదు చేయాలని నివాసితులకు సూచించారు. ఈ సమాచారం పోలీసులకు నేరాల నివారణలో, అనుమానాస్పద సంఘటనల దర్యాప్తులో మరియు సమయానుకూల చర్యలు తీసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్స్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, సోషల్ మీడియా హ్యాకింగ్, యూపీఐ మోసాలు, అనుమానాస్పద లింకులు మరియు ఏపీకే ఫైళ్ల గురించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు లేదా వ్యక్తిగత సమాచారం అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్



పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

ఇంటి దొంగతనాలు, చోరీలు మరియు కాలనీల్లో అనుమానాస్పద కదలికల నివారణపై కూడా ప్రజలకు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహించాలని, గృహ సేవకులు మరియు అద్దెదారుల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. ప్రయాణాలకు వెళ్లేటప్పుడు ఇళ్లను భద్రంగా తాళం వేసుకోవడం, విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా వదిలేయకపోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

ట్రాఫిక్ భద్రతపై కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా



పాటించాలని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నివారించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచిస్తూ, కుటుంబ సభ్యుల్లో బాధ్యతాయుత రహదారి వినియోగంపై అవగాహన పెంపొందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అల్వాల్ హిల్స్ కాలనీ నివాసితులు ఉత్సాహంగా పాల్గొని, ప్రజా భద్రత మరియు కమ్యూనిటీ పోలీసింగ్ కోసం అల్వాల్ పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ మరియు సెక్టార్ ఎస్ఐ దేవేందర్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈదులకుంట చెరువు పరిరక్షణలో సిపిఐ కీలక పాత్ర

**శేరిలింగంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఖానామెట్ సర్వే నెంబర్ 7లో ఉన్న సుమారు 6 ఎకరాల 5 గుంటల ఈదులకుంట చెరువు భూమిని కబ్జా నుంచి కాపాడడంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కీలక పాత్ర పోషించిందని పార్టీ నాయకులు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన చెరువు భూమిని సర్వే నెంబర్లను తారుమారు చేసి ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుర్తించిన సిపిఐ నాయకులు, అక్కడ జరుగుతున్న సెల్లార్ తవ్వకాల పనులను అడ్డుకుని అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసి చెరువు భూమిని రక్షించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అవసరమైతే ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం ఉన్నప్పటికీ చివరకు హైడ్రా జోక్యంతో చెరువు భూమి రక్షించబడటం ఆనందకరమని సిపిఐ నాయకులు అన్నారు. చెరువును వెంటనే సుందరీకరించి, రానున్న వర్షాకాలంలో పూర్వ వైభవంతో నీటితో నింపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చెరువు పరిరక్షణ కోసం పోరాడిన ప్రజలు, రిపోర్టర్లు, కార్యకర్తలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ సిపిఐ పార్టీ తరఫున విప్లవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కే చందు యాదవ్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే వెంకటస్వామి కే సుధాకర్. జెట్టి శ్రీనివాస్ మండల సహకార దర్శి. కోన సుధాకర్ మండల్ నాయకుడు. తుపాకుల రాములు మండల ఐఐటిసి అధ్యక్షులు. ఎస్ నారాయణ రఘు తదితరులు



పాల్గొన్నారు.

## మారబోయిన రవి యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు: బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి



యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి నాయకులు నరసింహ గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మారిపోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి
- ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

**చేవెళ్ల, మే 28 (ప్రజా జ్యోతి):** మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చేవెళ్ల మున్సిపల్





చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో కౌన్సిలర్ దవల్ గారి గోపాల్ రెడ్డి, 11 వ వార్డులో కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. పేద మహిళలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ల్ ఓ సి పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ , మే 28(ప్రజా జ్యోతి ):** పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ల్ఆ ఓ సి ర్థిక సహాయ పత్రాలను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది. సీఎం రిలీఫ్ ఫండ్ ల్కో ఓ సి సం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయ పత్రాలను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. వెంకటాపురం డివిజన్‌కు చెందిన ధరణి శ్రీ కు రూ.50,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ ల్ప ఓ సి త్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయం అందుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో తమ వంతు సహకారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీనివాసులు, సురేష్, విజయ్, శేఖర్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన కృష్ణ గౌడ్ ను సన్మానించిన

- కొత్తూరు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్



**కొత్తూర్ మే 28 (ప్రజా జ్యోతి):** హెడ్ కానిస్టేబుల్ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన కృష్ణ గౌడ్ కి గురువారం నార్సింగ్ పోలీస్ స్టేషన్ లో కొత్తూరు



తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ సన్మానం చేశారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాగా పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని వారు కోరారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ వేడుక.. . మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి ):** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ వేడుక త్యాగానికి ప్రతిరూపమని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగను



పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లోని ఈద్గా లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన(నమాజ్) లో జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను ఘనంగా సన్మానించారు. లిఅనంతరం జగన్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు పేదలకు దానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సర్వ మతాలకు నిలయమన్నారు. కుల మతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించుకుని మతసామరస్యాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్. మహమూద్. హాజీ. అన్వర్. యాసీన్. జాంగిర్. చాంద్ పాషా.. సత్తిరెడ్డి జనగామ శ్రీధర్. సాయిల్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మే 28(ప్రజా జ్యోతి ):** ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఐడిపిఎల్ చౌరస్తా వద్ద ఉన్నటువంటి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) విగ్రహానికి పూలమాలవేసి నివాళు



లర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఖ్యాతిని విశ్వ వ్యాప్తంగా తీసుకెళ్లిన గొప్ప మహనీయుడని, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి వినలేని కృషి చేశారని అదేవిధంగా సినీ రంగంలో గొప్ప నటనతో ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, రంగారావు, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్ యాదవ్, గడ్డం రాజేందర్ రెడ్డి, రవి, దిలీప్, శంకరయ్య, రవీందర్ గుప్తా, మల్లం శీను, శంకర్ గౌడ్, తోకల శీను, శ్రీకాంత్ ,చోటు ఓంకార్, శివ, సురేందర్, క్రాంతి తదితరులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## రాజబొల్లారంలో ఆనందోత్సాహాల మధ్య బక్రీద్




**మేడ్చల్, మే 28 (ప్రజాజ్యోతి):** త్యాగం, ప్రేమ, భక్తికి ప్రతిగా జరుపుకునే బక్రీద్ పండుగ రోజున ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారంలో గురువారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేసి బక్రీద్ పండుగను ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాజ బొల్లారం భాష మాట్లాడుతూ.. గంగ, జమున, సహజీబ్ లా అన్ని మతాలు సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలని భగవంతున్నీ బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రార్థించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎండి సమద్, ఎండి సాబీర్, ఎండి సోహెల్, ఎండి సాహిల్, ఎండి ఆరిఫ్, ఎండి ఆదిల్, ఎండి ఇమ్రాన్, ఎండి అవ్యాస్, ఎండి షహబాస్, ఎండి అక్తర్, ఎండి మస్కూద్, ఎండి సిద్ధిక్, ఎండి మఖబుల్, ఎండి కలీం, ఎండి అస్లాం తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పెరిగిన ఇంధన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని గుంటి విజయ్ చంద్ర డిమాండ్
- నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయన్న కాంగ్రెస్ నేత
- రైతులు, మధ్యతరగతి కుటుంబాలపై అధిక భారం పడుతోందని ఆవేదన



**మొయినాబాద్ : మే 28 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుంటి విజయ్ చంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్‌లో ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ఇంధన ధరల కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయని, దీంతో మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై అదనపు భారం పడుతోందని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగించే వాహనాలు, యంత్రాలకు డీజిల్ అవసరం ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ ఖర్చులు కూడా పెరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే ఇంధన ధరలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా పన్నులను తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి
- తలకొండపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలంటూ బీజేవైఎం శాఖ డిమాండ్




**తలకొండపల్లి,మే28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో రైతులు పండించిన పంటలు కనీసం మద్దతు ధరకు అమ్ముకునే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠ పాండు డిమాండ్ చేశారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు మాట్లాడుతూ...రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని వారు ధ్వజమెత్తారు.ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఖరి విడనాడాలని ఆయన అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో రైతులు పండించిన పంటను కనీసం మద్దత్తు ధరకు అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందన్నారు.రైతుల కోసం వెంటనే సీసీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుపేద,సన్న కారు,కౌలు రైతులులను దృష్టిలో ఉంచుకొన్ని వెంటనే కొనుగోలు కేంద్రంలు ఏర్పాటు చేయాలి అన్ని ప్రభుత్వంనికి వారు డిమాండ్ చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో నిలిచిన ధాన్యాలపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం దాన్యం కొనుగోలు వేగవంతం పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు లేరని,లారీలు అందుబాటులో లేవని అధికారులు సమాధానాలు చెప్పడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు.గత పదిహేను రోజులుగా రైతులు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నా,గోనె సంచులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.సీసీ ద్వారా కొనుగోలు చేయాల్సిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,పుట్ట నాగరాజు,విజయ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుని జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింటూ జన్మదిన వేడుకలు గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చింటూ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామంలో రైతుల పొలాల వద్ద బోర్ మోటర్ రిపేర్ ఉందని తెలుసుకొని సహాయం అందిస్తు బోరు మోటర్ రిపేర్ చేయిస్తున్న చింటూ సేవలపై ఆయన అభినందించారు.ఇలాంటి సేవలు మరిన్ని చేస్తూ ప్రజలతో మమేకముమై ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,బిలాల్,కుమార్ యాదవ్,రవి తదితరులున్నారు.

# తారకరామారావు 103వ జయంతి లో పాల్గొన్నపిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, మే 28 (ప్రజాజ్యోతి):** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత ,నటసార్వభౌమ, నటరత్న, పద్మ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పరిధిలోని దీప్తి నగర్ కాలనీ లో పద్మ, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు , విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ,నటరత్న, పద్మ స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్ 103వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే.నందమూరి తారకా రామారావు కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియజేసారు. అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని పిఏసి



చైర్మన్ గాంధీ కొనియాడారు.రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు,యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ సృష్టించారని,మరణం లేని జననం. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని ,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని,అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని,పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని,ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్ ,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ, నటరత్న, పద్మ స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్ గారి




103వ జయంతి ని పురస్కరించుకుని రక్తదానం శిబిరం ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు తలసేమియా చిన్నారుల కోసం ఉపయోగపడుతుంది అని,ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుండడంతో తలసేమియా,ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని,రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని,అన్ని దానంల కన్న రక్త దానం గొప్పది అని,రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడండి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రమాదం జరిగినప్పుడు, ప్రసవ సమయంలో,అనారోగ్యం పాలైనప్పుడు రక్తం అవసరం చాలా ఉంటుందన్నారు.రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని సార్లు రక్తదానం చేసినా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఎవరు కూడా భయపడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 28 (ప్రజాజ్యోతి)** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సుపరిపాలన అందించిన గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు అని,సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగి ఒక రాముడు ఒక కృష్ణుడు అంటే ఇలాగే ఉంటారు అనే నమ్మకాన్ని తెలుగు ప్రేక్షక హృదయాల్లో కలిగించి నటరత్నగా కీర్తి ఘటించారని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అర్బన్ కమిటీ సభ్యులు, తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి అన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ లో సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సినీ ప్రేక్షకులకు అభిమాన నటుడిగా,తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా ఆయన అందించిన సేవలను విస్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మరాటి బిక్షపతి, మనసురాబాద్ డివిజన్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, జనగా మహేందర్ కుమార్ యాదవ్, జనార్ధన్, రమేష్ గౌడ్, వినోద్ నాయక్, సాహిత్ కొమ్మర్ల, కోటేష్, విజయ్ గౌడ్, సంతోష్ సాగర్, బాలస్వామి, టిడిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లంచగొండితనంపై కఠిన చర్యలు తీసుకోవాలి

. అవినీతి అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించే విధానం రావాలి : సత్యం గౌడ్



**బోయిన్ పల్లి, మే 28.(ప్రజా జ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, ముఖ్యంగా రెవెన్యూ శాఖల్లో లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడుతున్న అధికారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయమని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో దాదాపు ప్రతిరోజూ ఒక ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ అలాంటి అధికారులపై కేవలం సస్పెన్షన్ చర్యలకే పరిమితం అవుతుండడం సరైన విధానం కాదని విమర్శించారు.చాలా సందర్భాల్లో అవినీతి ఆరోపణలతో పట్టుబడిన అధికారులు కొద్ది నెలల తర్వాత తిరిగి విధుల్లో చేరుతున్నారని, అదే సమయంలో ప్రైవేట్ రంగంలో చిన్న తప్పు చేసిన ఉద్యోగులను వెంటనే తొలగించి వారి జీవితాలను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం భిన్నమైన విధానం అమలవుతుండడం అన్యాయమని అభిప్రాయపడ్డారు.లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవినీతి నిరూపితమైతే నేరుగా ఉద్యోగాల నుంచి తొలగించే విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలని సూచించారు. అలా చేస్తే ఇతరుల్లో భయం ఏర్పడి అవినీతికి చెక్ పడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే అవినీతి నిర్మూలనకు కఠిన చట్టాలు అవసరమని, అవినీతి రహిత పాలన కోసం ప్రభుత్వం మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పేదింటి నిర్మాణానికి చేయుతనందించిన లింగరావుపల్లి సర్పంచ్



**తలకొండపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు ఎల్లప్పుడూ తమదైన శైలిలో సేవలందిస్తామని లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కలకొండ బ్రహ్మయ్య తమ అసంపూర్తి ఇంటి నిర్మాణం కోసం గ్రామ నాయకుల ద్వారా సర్పంచ్ కీ వివరించారు.వెంటనే గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి స్పందించి గురువారం నిరుపేద అసంపూర్తి ఇంటి నిర్మాణం కోసం ఒక లోడ్ ఇటుకలు( రెడీబ్రిక్ ) అందిచడం జరిగింది.ఈ సందర్భంగా సహాయం పొందిన కుటుంబం సభ్యులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య,బొచ్చుపల్లి రాములు,రాజమౌని చెన్నయ్య,రబ్బాని కలకొండ శ్రీలత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**తలకొండపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలు దర్గాల వద్ద ప్రత్యేక నమాజ్ ప్రార్థనలతో ఘనంగా జరిగాయి.ముస్లిం సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ పండుగనీ,పవిత్ర మక్కా యాత్ర హజ్ ఈ బక్రీద్ పండుగ నెలలోనే ఉంటుందని ముస్లిం మత పెద్దలు తెలిపారు.దైవానికి కావాల్సింది చిత్తశుద్ధి,సంకల్ప శుద్ధి దీనిని చూడటం కోసమే అన్నట్లు దైవం సర్వ మానవాళికి వివిధ రూపాల్లో రకరకాల పరీక్షలు వస్తాయని అన్నారు.అల్లా కరుణ ఎంతో గొప్పదని కొనియాడారు.అల్లాను ఎప్పుడూ ప్రసన్నం చేసుకునే విధంగానే మన ప్రవర్తన ఉండాలని అన్నారు.అల్లాపై ఉన్న భక్తితో ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడగా,ఆయన త్యాగానికి మెచ్చి అల్లా ఒక జంతువును బలిగా స్వీకరించినట్లు గ్రంథం ద్వారా పేర్కొనబడిందని వివరించారు.త్యాగాలు ఎంతో గొప్ప వని ముస్లింలు ఎల్లప్పుడూ త్యాగనిరతిని ప్రదర్శించాలని అన్నారు.బక్రీద్ పండుగ పురస్కరించుకొని ముస్లింలందరూ తలకొండపల్లి మండల కేంద్రంలోని మజీద్ నుండి ర్యాలీగా భక్తిశ్రద్ధలతో కు వెళ్లి నమాజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాజా పాషా,సజ్జు పాషా,గౌస్ పాషా,ఎండీ పాషా,అజీమ్,అన్వర్,జాఫర్ స్మైల్,వాజిద్,ఇమ్రాన్,ఆమీర్,జాంగిర్ మహబూబ్ బలి,సుల్తాన్ మబ్బులు భాషిత్,రియాన్ బాబా ముస్లిం మత పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

## త్యాగం, ప్రేమ, సోదరభావానికి బక్రీద్ ప్రతీక : జంపన ప్రతాప్







**బోయిన్ పల్లి, మే 28.(ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని, అల్లాహ్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆకాంక్షించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం, తోటి వారిపట్ల మానవత్వంతో వ్యవహరించడం బక్రీద్ పండుగ ప్రధాన సందేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోటు, మౌలా, సులేమాన్, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, బండి శ్రీనివాస్, యాదగిరి, దాఫేదార్ గణేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సింగిడి మల్ రెడ్డి మరణం బాధాకరం



**తలకొండపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో బుధవారం సాయంత్రం సింగి రెడి మల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆయన 1994-1995లో తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా బోధించేవారని తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య తెలిపారు. ఆయన అకాల మరణం చెందడంతో తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పెరుమాంళ్ల జోతయ్య,అవాంఛ నరసింహ రాజు రెడ్డిలు కాకునూరు గ్రామానికి చేరుకుని సింగిరెడ్డి మల్ రెడ్డి ప్రార్థిగా దేహానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యం....

-మొదటిపేజీ తరువాయి

ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాక దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటోందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు, రాష్ట్రాలు సైతం ఆలోచించని విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రులు “యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ” నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె.శశాంక, ఐఏఎస్, మహేశ్వరం డీసీపీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్

కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే సిద్ధరామయ్య దిల్లీ వెళ్లారు. తదుపరి ప్రభుత్వ ఏర్పాటుపై అధిష్ఠానంతో చర్చించేందుకే ఆయన హస్తిన వెళ్లినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తున్న డీకే శివకుమార్ కూడా దిల్లీకి పయనమయ్యారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ప్రస్తుతం శివకుమార్ నిర్వహిస్తున్న కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరొకరిని ఎంపిక చేయడంపైనా చర్చించే అవకాశముంది. రాజ్యసభకు, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లబోనని చెబుతున్న సిద్ధరామయ్య, తదుపరి కర్ణాటక ప్రభుత్వంలో ఎలాంటి పాత్ర పోషించనున్నారనేది కూడా ఆసక్తికరంగా మారింది.

**వాతావరణ ప్రభావం- విమానం జయపురకు మళ్లింపు**

సిద్ధరామయ్య ప్రత్యేక విమానంలో దిల్లీకి బయల్దేరారు. అయితే దిల్లీలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సిద్ధరామయ్య ప్రయాణిస్తున్న విమానాన్ని జయపురకు మళ్లించారు. అదే విమానంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ఏ×జజ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సూర్జేవాలా, మంత్రులు కె.జె. జార్జ్, బైరతి సురేష్, న్యాయ సలహాదారు పొన్నన్న, శాసన మండలి సభ్యులు డాక్టర్ యతీంద్ర, ఏ×జజ కార్యదర్శి అభిషేక్ దత్ ఉన్నారు. దిల్లీ చేరుకున్న అనంతరం సిద్ధరామయ్య కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేలను కలవనున్నారు. శుక్రవారం దిల్లీలోనే బస చేయనున్న సిద్ధరామయ్య, పార్టీ అగ్రనాయకత్వంతో జరిగే సమావేశంలో మంత్రివర్గ ఏర్పాటు, మంత్రి పదవుల కేటాయింపుపై చర్చించనున్నట్లు సమాచారం.

**మద్దతుదారుల ఆందోళన**

ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. శివమొగ్గలోని శివప్పనాయక సర్కిల్ వద్ద ఆయన మద్దతుదారులు ధర్నాకు దిగారు. కురుబ సామాజికవర్గానికి చెందిన నేతల ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. రెండు పొట్టేళ్లను కూడా ఘటనాస్థలానికి తీసుకువచ్చారు. సిద్ధరామయ్య నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రోడ్డుపై టైర్లను తగులబెట్టారు. ఆయనకు మద్దతుగా, హైకమాండ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగాలని డిమాండ్ చేశారు. యాద్గిర్‌లో సిద్ధరామయ్య వీరాభిమాని రాజ్‌కుమార్ అనే వ్యక్తి సుభాష్‌చంద్ర సర్కిల్ వద్ద మౌనప్రదర్శన చేపట్టారు. ఆయన రాజీనామా నిర్ణయంపై ఆవేదన వ్యక్తం చేశారు.

## దీనిని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానం వివాదాస్పదంగా మారింది. ఈ విధానం కారణంగా తమకు తక్కు వ మార్కులు వచ్చాయని, సమాధాన పత్రాలు కూడా తారుమారయ్యాయని కొందరు విద్యార్థులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తమ డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ సురక్షితమైనది, పటిష్టమైనదని అన్నారు. అలాగే ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని

# ఎండిన నేలకు... చినుకుల సందడి!

రుతుపవనాలు ఎంట్రీ.. 2 రోజుల్లో...!

వానకు ముందు వడగాలులు వచ్చే ప్రమాదం..!

జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు

**తలకొండపల్లి,మే 28 (ప్రజాజ్యోతి):** వడగాలుల తీవ్రత, ఈదురుగాలుల బీభత్సం రెండు రోజులలో రాబోయే రుతుపవనాల రాక... మంచిదే...మంచిదే...ఒకటికి మంచి రెండుకు చెడు...ఆదేంది అనుకుంటున్నారా...భూమాత దాహాన్ని తీర్చే అమృత వర్షాలు...
ఎండల వేడిని తరిమికొట్టే చల్లని గాలులు..
రైతన్నల గుండెల్లో నింపనున్నాయి ఆశలు ...కానీ ఈ లోపు వాతావరణంలో వచ్చే మార్పులు,
తెలియజేస్తున్నాయి మనకు హెచ్చరికలు!

**ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు**

ఎండ తీవ్రత తోపాటు ఈదురుగాల బీభత్సం
నిప్పులు కురిసే వేసవి వేళ, వడగాల్పుల...ఈదురుగాలులతో అయోమయం అధోగతి తప్పక మానదు...
ప్రకృతి ఆగ్రహానికి అడ్డుకట్ట వేయలేము,
జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకుందాము!

**జాగ్రత్తలు..తీసుకోండి..**

వడగాల్పులు వీచే వేళ బయటకు వెళ్లకండి,



మంచినీరు, మజ్జిగ ఎక్కువగా తాగండి!
ఈదురుగాలులు వీచేటప్పుడు చెట్ల కింద నిలవకండి,
కరెంట్ స్తంభాలకు దూరంగా జరగండి...
వాతావరణ సమాచారం వినడం మరువొద్దు!
జాగ్రత్తే మనకు రక్ష అని నమ్మండి,తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయి.
ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం



ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.


**పగటిపూట ఉష్ణోగ్రతలు.. ఎక్కువయ్యే ప్రమాదం!**

రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. అందువల్ల రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ముకేశ్ అంబానీ వేతనం సున్నా..

## వరుసగా ఆరోసారి జీతం అందుకోని రిలయన్స్ చైర్మన్

**న్యూఢిల్లీ :** దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీ వరుసగా ఆరోసారి ఎలాంటి వేతనం అందుకోలేదు. 2008-09 నుంచి 2019-20 వరకు ప్రతియేటా రూ.15 కోట్ల వార్షిక రెమ్యునేషన్ అందుకున్న ముకేశ్.. 2020-21 నుంచి 2025-26 వరకు ఎలాంటి వేతనం తీసుకోలేదని సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆయన డివిడెండ్ మాత్రమే తీసుకుంటున్నారు. కరోనా సమయంలో తన వేతనాన్ని పూర్తిగా విరాళం ఇచ్చిన ఆయన ఆ సమయంలో భవిష్యత్తులో జీతం తీసుకోకూడదని నిర్ణయించుకున్నారు. ఇక అప్పటి నుంచి(2020-21 నుంచి 2025-26 వరకు) ఇప్పటి వరకు ఎలాంటి వేతనం పొందలేని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.
గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీ విడుదల చేసిన వార్షిక నివేదికలో ముకేశ్ అంబానీ ఎలాంటి వేతనం తీసుకోలేదని, అలవెన్స్‌లు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు మాత్రం పొందారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ కన్సాలిడేటెడ్ నికర లాభం 95,754 కోట్ల లాభాన్ని ఆర్జించగా, మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,19,103 కోట్లకు చేరుకున్నది. కంపెనీలో 1.61 కోట్ల షేరు కలిగివున్న ముకేశ్ అంబానీ గతేడాదికిగాను రూ.9.66 కోట్ల డివిడెండ్



చెల్లింపులు జరిపారు. సంస్థలో ప్రమోటర్లు 664.5 కోట్ల షేర్లు లేదా 50.07 శాతం వాటా ఉండటంతో రూ.3,987 కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది.
అలాగే అంబానీ బ్రదర్స్ నిఖిల్, హితాల్ మెస్వానీలు రూ.25 కోట్ల వార్షిక వేతనాన్ని అందుకున్నారు. వీటిలో రూ.10 కోట్లు..వేతనం, అలవెన్స్ వంటి రూపంలో ఆయన పొందారు. 2023లో కంపెనీ బోర్డులోకి చేరిన ఆయన పిల్లలు ఇషా, ఆకాశ్, అనంత్‌లు గత ఆరేండ్ల నుంచి ఎలాంటి వేతనం పొందలేదని పేర్కొంది. వీరు కేవలం వేతనం కింద రూ.12.17 కోట్లు(రూ.2.29 కోట్లు కమిషన్ కలుపుకొని) గతేడాదికిగాను పొందారు. కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రామిందర్ సింగ్ గుజ్రాల్, శుమీత్ బెనర్జీ, ఎస్బీఐ మాజీ చైర్‌పర్సన్ అరుంధతీ భట్టాచార్య, మాజీ సీవీసీ కేవీ చౌదరి, బ్యాంకింగ్ వెటరన్ కేవీ కామ్‌లు కమిషన్ కింద రూ.2.5 కోట్లు పొందారు. అంతక్రితం ఏడాది అందుకున్న రూ.2.25 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగింది.

**రిటైల్ రంగం అంతంతే: రిలయన్స్**

దేశీయ సంఘటిత రిటైల్ రంగం స్వల్పకాలికంగా ఒత్తిడికి గురికాకతప్పదని రిలయన్స్ రిటైల్ వెల్లడించింది. అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్న స్థూల ఆర్థిక పరిస్థితులు నిరాశాజనకంగా ఉండటం ఇందుకు కారణమని, కానీ, భవిష్యత్తులో ఈ రంగం రెండంకెల వృద్ధిని నమోదు చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొంది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ రిటైల్ రూ.3 లక్షల కోట్ల విక్రయాలు జరిపింది.

# రూపాయిని ఇంకా నష్టపోనివ్వాలి.. మరికొంత కాలం ఆర్బీఐ జోక్యం చేసుకోవద్దు

ముంబై, మే 28: కరెన్సీ మార్కెట్‌లో రూపాయి పతనాన్ని స్వేచ్ఛగా కొనసాగనివ్వాలని, మరికొంత కాలం ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జోక్యం చేసుకోవద్దని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. అప్పుడే అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను భారతీయ కరెన్సీ తట్టుకోగలదని వ్యాఖ్యానించారు. అలాగే ద్రవ్యోల్బణం విజృంభిస్తే.. దాన్ని కట్టడి చేసేందుకు వడ్డీరేట్ల పెంపునకు బదులు ఇతర ద్రవ్యపరమైన సాధనాలను వినియోగించాలని పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో ఆర్బీఐకి దువ్వూరి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను రెండో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షను వచ్చే వారం ఆర్బీఐ చేపట్టనున్న క్రమంలో దువ్వూరి వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడంలో ద్రవ్య విధానం పాత్ర ఎప్పుడూ చివర్లోనే అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే వడ్డీరేట్ల పెంపుతోనే ద్రవ్యోల్బణం ఆందోళనల్ని తగ్గించవచ్చని విశ్వసిస్తే ఆర్బీఐ ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయవచ్చునని కూడా అన్నారు.

**నిజంగా సవాలే..**

ప్రతికూల పరిస్థితుల్లో రూపాయి మారకం విలువను స్థిరీకరించడం నిజంగా ఓ సవాలేనని దువ్వూరి అన్నారు. కాగా, ఈ నెల 20న డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ తొలిసారి 97 మార్కు దరిదాపుల్లోకి వెళ్లింది. దీంతో ఆర్బీఐ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అప్పట్నుంచి కొద్దికొద్దిగా కోలుకోవడం మొదలుపెట్టింది. ‘మారకం రేటు సంక్షోభాలు చివరకు నమ్మకాన్నే దెబ్బతీస్తాయి. ఒకవేళ మదుపర్లు, దిగుమతిదారులు, ప్రజలు రూపాయి విలువ మరింత పడిపోతుందనే విశ్వసిస్తే.. ఇంకా అప్రమత్తమవుతారు. ఈ పరిణామం రూపాయిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది. అప్పుడు లాభాల కోసం ఎగుమతిదారులు తమ డాలర్లను వెనుకకు తీసుకురావడాన్ని ఆలస్యం చేస్తారు. ఫలితంగా దిగుమతిదారులు డాలర్ల కొనుగోలుకు ఎగబడుతారు. ప్రజలు బంగారంపై దృష్టి పెడితే.. మదుపర్లు నష్టాలను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు’ అని దువ్వూరి విశ్లేషించారు. ఈ సమయంలోనే ఆర్బీఐ, ఇతరత్రా విధానకర్తలు భయపడకుండా, రక్షణాత్మకంగా కాకుండా సమర్థవంతమైన నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

**తగ్గిస్తే అది.. పెంచితే ఇది..**

‘కీలక వడ్డీరేట్లను తగ్గిస్తే దేశ ఆర్థిక వృద్ధికి మద్దతిచ్చినట్టవుతుంది. కానీ ద్రవ్యోల్బణం విజృంభించే ప్రమాదం ఉన్నది. పరిస్థితులు డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనానికీ దారితీయగలవు. అలాగే వడ్డీరేట్లను పెంచితే జీడీపీకి దెబ్బ. కాబట్టి ఈ విషయంలో బ్యాలెన్సింగ్.. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీకి ఎప్పుడూ కత్తి మీద సామే’ అని దువ్వూరి అభిప్రాయపడ్డారు. జూన్ 3-5 తేదీల్లో ఆర్బీఐ ద్రవ్య సమీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియా సంక్షోభంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పరుగులు పెడుతున్న ముడి చమురు ధరలు.. దేశీయ మార్కెట్‌లో ఇంధన ధరల్ని ఎగదోస్తున్నాయి. ఇప్పటికే లీటర్ పెట్రోల్, డీజిల్ రేట్లు దాదాపు రూ.8 చొప్పున ఎగిశాయి. సీఎన్‌జీ, వంటగ్యాస్ ధరలూ ఎగబాకాయి. ఈ నేపథ్యంలో రాబోయే ఆర్బీఐ ద్రవ్య సమీక్ష నిర్ణయాలు అత్యంత కీలకమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతం వద్ద ఉన్నది. ఏడాది కిందట 6.50 శాతంగా ఉంటే.. 1.25 శాతం మేర ఆర్బీఐ తగ్గించింది. ఓ

# పవన్‌పై కామెంట్స్.. బీజేపీ ఫైర్

**హైదరాబాద్ :** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన కేసుల విషయంలోలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సంఘీభావ సమావేశం ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. నాగేశ్వర్‌కు మద్దతు తెలపాల్సిన వేదికపై, కొందరు వక్తలు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యంగా వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ రంగు పులుముకుంది. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛను అణచివేస్తున్నారంటూ మొదలైన ఈ చర్చ, కొద్దిసేపటికే దారి తప్పింది. వేదికపై ఉన్న కొందరు వక్తలు ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం , ఆయన తీరుపై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. సంఘీభావ సభ కాస్తా పవన్ కల్యాణ్ టార్గెట్ సభగా మారిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ఏపీ బీజేపీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన తప్పును తానే ఒప్పుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో జనసేన శ్రేణులు భగ్గుమన్నాయి. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన వారిపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నారు. పవన్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన మేధావులను బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై మేధావి వర్గంలో కూడా చీలిక కనిపిస్తోంది. నాగేశ్వర్‌పై కేసులను ఖండించడంలో తప్పు లేదని, కానీ అదే సమయంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించడం వల్ల అసలు సమస్య పక్కదారి పడుతుందని కొందరు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు మధ్య ఉన్న గీతను మేధావులు గుర్తించకపోతే వారి విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

# జూన్‌లో టాలీవుడ్ జాతర..

## ‘పెద్ది’ నుంచి ‘స్వయంభూ’ వరకు భారీ రిలీజ్‌లు రెడీ!

2026 జూన్ నెల టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. విభిన్న జోనర్లలో తెరకెక్కిన సినిమాలు వరుసగా థియేటర్లలోకి రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా స్టార్ హీరోల చిత్రాలు, హారర్ కామెడీలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు, స్పోర్ట్స్ డ్రామాలు ఇలా అన్ని రకాల సినిమాలు ఈ నెలలో ప్రేక్షకులను అలరించబోతున్నాయి. జూన్ మొదటి వారంలోనే టాలీవుడ్ బాక్సాఫీస్‌కు భారీ ఊపు రానుంది. జూన్ 3న ‘అసురాసుర’ సినిమా విడుదల కానుంది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇక జూన్ 4న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం ‘పెద్ది’ థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ట్రైలర్, టీజర్లు సోషల్ మీడియాలో భారీ హైప్ క్రియేట్ చేశాయి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో యాక్షన్, ఎమోషన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. అదే వారంలో జూన్ 5న ‘రావ్ బహదూర్’ విడుదల కానుంది. అలాగే హాలీవుడ్ ఫాంటసీ యాక్షన్ చిత్రం ‘మాస్టర్స్ ఆఫ్ ది యూనివర్స్’ కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మొదటి వారంలోనే బాక్సాఫీస్ వద్ద మంచి పోటీ కనిపించనుంది. జూన్ రెండో వారం మాత్రం కాస్త నెమ్మదిగా ఉండనుంది. జూన్ 11న ‘సంగీతం’ అనే సినిమా మాత్రమే విడుదల కానుంది. సంగీతం ప్రధానంగా తెరకెక్కిన ఈ చిత్రంపై సంగీత ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. అయితే అసలు పోటీ మాత్రం జూన్ మూడో వారంలో కనిపించనుంది. జూన్ 19న ఒకేసారి నాలుగు సినిమాలు థియేటర్లలోకి రాబోతున్నాయి. ‘బాలన్ ది బాయ్’, ‘ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు’, హారర్ కామెడీ మూవీ ‘చెట్టు మీద దెయ్యం నాకేం భయం’, అలాగే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో తెరకెక్కిన ‘మా ఇంటి బంగారం’ సినిమాలు ఒకేరోజు విడుదల కానున్నాయి. ఈ నాలుగు చిత్రాలు పూర్తిగా భిన్నమైన జోనర్లలో ఉండటంతో ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్ లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా హారర్ కామెడీ సినిమాలకు ఇటీవల మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో ‘చెట్టు మీద దెయ్యం నాకేం భయం’పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. జూన్ చివరి వారం మాత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హంగామా ఉండనుంది. జూన్ 26న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘స్వయంభూ’ విడుదల కానుంది. ఈ సినిమాపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి బజ్ నెలకొంది. అదే రోజున స్పోర్ట్స్ డ్రామా ‘సూపర్ గోల్’ కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజకీయ నేపథ్యంతో తెరకెక్కిన ఇంటెన్స్ డ్రామా ‘లెనిన్’ కూడా జూన్ 26నే విడుదల కానుండటం విశేషం. దీంతో నెలాఖరులో మూడు ప్రధాన చిత్రాలు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగనున్నాయి. మొత్తం మీద చూస్తే 2026 జూన్ నెల టాలీవుడ్ ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వబోతోందనే చెప్పాలి. భారీ పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న కాన్సెప్ట్ మూవీస్ వరకు అన్ని రకాల చిత్రాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇక వీటిలో ఏ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందో చూడాలి.





## వాట్ ఏ ప్లాన్ గురూ.. మహేశ్ బాబు వారణాసి వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్ ఆన్ ది వే.. !


మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. జక్కన్న టీం నెక్స్ట్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్ తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్ స్టాప్ నెల పాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్ బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీ ఫస్ట్ పార్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయన్నట్టు ఇప్పటికే ప్రకటించింది టీం. సెకండ్ పార్ట్ 2029లో వస్తుందని వార్తలు రాగా.. రాజమౌళి టీం రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలి.




## సూర్య ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ లాంగ్ వీకెండ్‌ను టార్గెట్ చేస్తూ ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తుంది. ‘సార్’, ‘లక్కీ భాస్కర్’ వంటి వరుస హిట్లతో జోరుమీదున్న వెంకీ అట్లూరి, ఈసారి సూర్యతో కలిసి ఒక విలక్షణమైన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాను ప్రేక్షకు ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాలో సూర్య 40 ఏళ్ల అంతర్జాతీయ పిస్టల్ షూటర్ ‘సంజయ్ విశ్వనాథ్’ పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతుండగా.. సూర్య సరసన యంగ్ బ్యూటీ మమితా బైజు కథానాయికగా నటిస్తుంది. సీనియర్ నటీమణులు రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, మరియు భవాని శ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి సినిమాటోగ్రఫీని, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## భారతీయ ఇండీ సినిమాకు కేరాఫ్ అడ్రస్‌గా రానా



తెలుగు హీరో రానా దగ్గుబాటికి చెందిన ‘స్పిరిట్ మీడియా’ మన దేశంలో ఇండీ సినిమాలకు సరికొత్త ప్లాట్‌ఫామ్‌గా మారుతూ కొత్త ట్రెండ్ సెట్ చేస్తుంది. ఇండియాలోని అన్ని భాషలకు చెందిన చిన్న చిత్రాలను, క్రియేటివ్ కథలను సపోర్ట్ చేస్తూ వాటిని థియేటర్ల వరకు తీసుకురావడానికి స్పిరిట్ మీడియా గట్టిగా ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఫిల్మ్ ఫెస్టివల్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న సినిమాలను, మన నేటివిటీకి దగ్గరగా ఉండే నిజాయితీ గల కథలను ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడమే స్పిరిట్ మీడియా మెయిన్ టార్గెట్. దీనివల్ల పెద్దగా గుర్తింపు లేని ఎంతోమంది ప్రతిభావంతులైన దర్శకులు, రచయితలకు తమ కథలను దేశవ్యాప్తంగా చూపించే ఒక అద్భుతమైన ఛాన్స్ దొరుకుతోంది. ఈ ఇండీ ఫిలిం మూవ్‌మెంట్‌లో ప్రస్తుతం నార్త్ ఈస్ట్ సినిమాలు చాలా స్పెషల్‌గా నిలుస్తూ వేగంగా ఎదుగుతున్నాయి. సిక్కిం, అసోం, మణిపూర్ లాంటి ప్రాంతాల నుండి వస్తున్న సినిమాలు ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ అనుభూతి ఇస్తున్నాయి. అక్కడి విభిన్నమైన కల్చర్‌ని, అచ్చమైన భావోద్వేగాలని చాలా రియలిస్టిక్‌గా చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ గా ఈ శుక్రవారం థియేటర్లలోకి వస్తున్న సిక్కిం మూవీ ‘షేప్ ఆఫ్ మోమో’ని చెప్పుకోవచ్చు. ట్రిబేనీ రాయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే 15కి పైగా అంతర్జాతీయ అవార్డ్స్ గెలుచుకుంది. జోయా అక్తర్, పాయల్ కపాడియా లాంటి క్రేజీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ గా సపోర్ట్ ఇవ్వడం విశేషం. ఇలాంటి అద్భుతమైన సినిమాలను థియేటర్లకు తీసుకురావడం ద్వారా స్పిరిట్ మీడియా అన్ని ప్రాంతాల సినిమాలకు సమానమైన ఇంపార్టెన్స్ ఇస్తూ ఒక మంచి సినిమా కల్చర్ ని బిల్డ్ చేస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com